నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# జగిత్యాల

బుధవారం 29 నవంబర్ 2023
WEDNESDAY, NOVEMBER 29, 2023 | JAGTIAL | 3



ధర్మపురి: ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి కొప్పుల ఈశ్వర్

## ఢిల్లీకి గులాం కొట్టేటోళ్లా.. జనం మధ్యే ఉండేటోళ్లా..

- ఎవరు కావాలో నిర్ణయం తీసుకోండి
- ధర్మపురికి టూరిస్టుల లెక్క కాంగ్రెసోళ్లు వస్తున్నరు
- వాళ్లతో అయ్యేది లేదు.. పోయేది లేదు
- ఒకప్పుడు ధర్మపురి ఎట్లుండే.. ఇప్పుడెట్ల అభివృద్ధి చెందిందో చూడండి • మరొకసారి ఆశీర్వదించండి.. నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుత • ధర్మపురిలో మంత్రి కొప్పుల ఈశ్వర్

.. 2లో





కలెక్టరేట్: రోడ్ షోకు హాజరైన ప్రజలనుద్దేశించి మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కవిత, పక్కన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సంజయ్, ఎమ్మెల్సీ రమణ

# బీఆర్ఎస్‌దే హవా

## గెలుపు ధీమాలో శ్రేణులు



## కాంగ్రెస్‌వి దొంగ బాండ్ పేపర్లు

.. 12లో



- ఇలాగే కర్ణాటకలోనూ రాసిచ్చి.. నెలకే మూలకేసింద్రు
- జీవన్‌రెడ్డి ప్రజల కోసం పనిచేసి ఉంటే నేడు బాండ్ పేపర్ దుస్థితి వచ్చేనా..?
- ఎన్నడన్నా పేదలకు పైసా సాయం చేసిండా..?
- వాళ్ల మాటలు నమ్మితే మోసపోతరు
- జగిత్యాల ప్రజల అభీష్టం మేరకు మాస్టర్ ప్లాన్ ఉంటది
- నిజామాబాద్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత
- జగిత్యాల అభ్యర్థి సంజయ్‌కుమార్‌కు మద్దతుగా జిల్లా కేంద్రంలో రోడ్‌షో
- వేలాదిగా తరలివచ్చిన ప్రజానీకం

• నెల రోజులుగా హోరెత్తిన ప్రచారం • సీట్లు ఖరారు నుంచే రంగంలోకి గులాబీ అభ్యర్థులు • మూడు నెలల నుంచి ప్రజలతో మమేకం • చేసిన అభివృద్ధి.. చేయబోయే పనులను వివరిస్తూ ఓట్ల అభ్యర్థన • అధినేత ప్రజా ఆశీర్వాద సభలతో ఫుల్ జోష్ • ప్రసంగాలతో ఆలోచన రేకెత్తించిన సీఎం కేసీఆర్ • కరెంట్, ధరణి, ఓటు హక్కు వినియోగం • ముఖ్యమంత్రి హామీలపై సంపూర్ణ విశ్వాసం • మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభలు • రోడ్‌షోలతో ఉత్సాహం • సకల జనుల నుంచీ పెరిగిన మద్దతు • ముగిసిన ప్రచారం.. ఆఖరి రోజూ హోరాహోరు • వేలాది మందితో రోడ్‌షోలు.. ర్యాలీలు ..మధ్యపేజీలో

అసెంబ్లీ ఎన్నికల ప్రచార పర్వం ముగిసింది. పోలింగ్‌కు 48 గంటల ముందే నిలిపేయాల్సి ఉండగా, మంగళవారం సాయంత్రం 5గంటలకే బంద్ అయింది. నెల నుంచి జోరుగా సాగిన ప్రచారం, ఆఖరి రోజూ హోరెత్తింది. రోడ్ షోలు, భారీ ర్యాలీలు, సభలతో ఎక్కడ చూసినా రాజకీయ వేడి కనిపించింది. అయితే ఆది నుంచీ ప్రజల మధ్యే ఉన్న బీఆర్ఎస్ అభ్యర్థులు అప్పుడే గెలుపు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఆగస్టులో అభ్యర్థులను ప్రకటించగా, అప్పటి నుంచే రంగంలోకి దిగారు. నిత్యం ప్రజాక్షేత్రంలో తిరుగుతూ.. ప్రతి గడపనూ తడుతూ జనంతో మమేకమయ్యారు. తొమ్మిదిన్నరేండ్లలో చేసిన అభివృద్ధిని.. తాము గెలిస్తే చేయబోయే పనులను, బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ఇటు ప్రగతి ప్రదాత, ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రతి నియోజకవర్గంలోనూ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహించి జోష్ నింపారు. కాంగ్రెస్ పాలనలో అనుభవించిన కష్టాలు, ఇప్పుడు మళ్లీ కరెంట్‌పై దొంగ మాటలు, ధరణి, రైతుబంధుపై చేస్తున్న కుట్రలు.. బీఆర్ఎస్ పాలనలో విజయాలు, 24గంటల కరెంట్, ధరణి, రైతుబంధుతో జరుగుతున్న మేలును కేసీఆర్ తన ప్రసంగాల్లో వివరిస్తూ ప్రజల్లో ఆలోచన రేకెత్తించారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వినియోగం, ప్రధానంగా ఆగమాగమై ఓటేస్తే జరిగే పరిణామాలు, ఆలోచించి వేస్తే కలిగే ప్రయోజనాలను వివరించగా, ప్రతి గ్రామంలోనూ జోరుగా చర్చిస్తున్నారు. అధినేత చెప్పిన విషయాలను అంగీకరిస్తూ.. సంపూర్ణ విశ్వాసం ప్రకటిస్తున్నారు. ఇటు మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత సభలు, రోడ్‌షోల్లో నిర్వహించగా, పెద్ద సంఖ్యలో తరలివచ్చి మద్దతు తెలిపారు.

- జగిత్యాల, నవంబర్ 28 (నమస్తే తెలంగాణ)



కోరుట్ల: మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

## నేను మీ బిడ్డను

- ఇక్కడే పుట్టా.. ఇక్కడే పెరిగా
- ఒకసారి ఆశీర్వదించండి.. అభివృద్ధి చేస్తా
- ప్రతిపక్ష నాయకులు విజ్ఞతను మరిచి ప్రవర్తిస్తున్నరు
- ఓట్ల కోసం ప్రజల మధ్య చిచ్చుపెడుతున్నరు
- రాజకీయాల్లో వ్యక్తిగత దూషణలు పనికిరావు
- కోరుట్ల అభ్యర్థి డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల

.. 2లో



చొప్పదండి: కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి సుంకె రవిశంకర్

## అభివృద్ధి చేశా.. ఆశీర్వదించండి

- మరోసారి అవకాశమిస్తే సిరిసిల్ల తరహాలో చొప్పదండిని తీర్చిదిద్దుతా
- పట్టణంలో పన్నులు తగ్గిస్తాం
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే సుంకె రవిశంకర్
- పలు వార్డుల్లో ఇంటింటి ప్రచారం

.. 4లో